## ఆస్తికోసం తమ్మునిపై అన్న కుటుంభ సభ్యుల దాడి

పలమనేరు,పెన్ పవర్, జనవరి 24, ఆస్తికోసం తమ్మునిపై అన్న కుటుంభం దాడి చేసింది.గంగవరం మండలంలోని దండపల్లె పంచాయతీ వేమనపల్లెకు చెందిన మునెప్ప,సరసమ్మ మరియు కుమారుడు రంజిత్ కలిసి శనివారం తమ వ్యవసాయ పొలం వద్ద ఉండగా ఆయన అన్న కుటుంభ సభ్యులు గురప్ప, దొరస్వామి,రవి,సంధ్య,లక్ష్మమ్మలు అనవసరంగా దుర్భాశలు ఆడుతూ పదునైన ఆయుధాలతో దాడి చేసి గాయపరిచారు.ఈ దాడిలో మునెప్ప తీవ్రంగా గాయపడి, అపస్మారక స్థితిలోపడి ఉన్న అయనను గ్రామస్తుల సహాయంతో ఆయన కుటుంబ సభ్యులు పలమనేరు ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.కొన్ని సంవత్సరాలుగా అన్నదమ్ముల మధ్య ఆస్తితగాదాల కారణంగానే నిత్యం గొడవలు జరుగుతున్నట్లు గ్రామస్తుల ద్వారా



తెలిసింది.కాగా ఈ ఘటనపై గంగవరం పోలీసులకు కూడా పిర్యాదు చేసినట్లు భాదితులు తెలిపారు.

పెన్ పవర్
రాయలసీమ
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి జిల్లా । చిత్తూరు జిల్లా । వై.ఎస్.ఆర్. కడప జిల్లా ।

# చిన్నారి కిడ్నాప్ కేసులో 6 మంది అరెస్ట్.

**- రైలులో భిక్షాటన చేయించి ఆపై విక్రయింపు. - కిడ్నాప్ వ్యవహారంలో అందరూ తమిళనాడు వాసులే.**

తిరుపతి,పెన్ పవర్,జనవరి 24.

13 నెలల చిన్నారి కిడ్నాప్ కేసులో 6 మందిని అరెస్టు చేసి సుఖాంతం చేశారు తిరుపతి ఈస్ట్ పోలీసులు. ఈనెల 21న తిరుపతి నగరంలోని చింతల చేనులో ఇంటి ముందర ఆడుకుంటున్న చిన్నారి జయ శ్రీ కిడ్నాప్ చేసిన విషయం పెన్ పవర్ పాఠకులకు తెలిసిందే.... కిడ్నాప్ వ్యవహారం పై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అడిషనల్ డీఎస్పీ రవి మనోహర చారి మాట్లాడుతూ...బాధితుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 50/2026 కేసు నమోదు చేసి విచారణను వేగవంతం చేశాం. విచారణలో సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులు మారెమ్మ,మురుగన్ భార్యాభర్తలే అని గుర్తించగలిగాము. నిందితులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలుగా ఏర్పడి వెతుకులాట కొనసాగించి వారి సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా తమిళనాడు రాష్ట్రం వేలూరు ప్రాంతంలో ఉన్నట్లు సిగ్నల్ డంప్ టెక్నికల్ తో గుర్తించగలిగాము. కిడ్నాప్ చేసిన మారెమ్మ ఆమె భర్త మురుగన్ అదుపులోకి తీసుకొని విచారించాం. కాగా మద్యం మత్తులో ఉన్న వీరు ఇరువురు మత్తు నుండి కోలుకున్న అనంతరం ఓ కుటుంబానికి చిన్నారిని విక్రయించినట్లు మా ఎదుటఒప్పుకున్నారు. చిన్నారి జయశ్రీ ఉన్న ఇంటి



వద్దకు చేరుకుని పాపను స్వాధీనం చేసుకున్నాము అలాగే నిందితులతో పాటు కొనుగోలు చేసిన కుటుంబ సభ్యులు నలుగురిని విడధం పట్టణం వద్ద అరెస్టు చేసాం. కిడ్నాపర్లు కొనుగోలు చేసిన కుటుంబ సభ్యులు అందరూ తమిళనాడు వాసులే. చిన్నారి జయశ్రీ ని విక్రయించకమునిపే రైలులో కాట్పాడి నుండిఈ రోడ్ వరకూ బిక్ష యాటన చేయించి పబ్బం గడుపుకున్నారు. నిందితుల వద్ద ఉన్న చిన్నారి పాలబుడ్డి, టవలు, తోపాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం. కిడ్నాప్ చేసిన మరియమ్మ మురుగన్ భార్యాభర్తల తో పాటు కొనుగోలు చేసిన చంద్రమ్మ, ఆమె భర్త చిన్న కన్నన్ తమ్ముడు జయ పాల్ రాజ్, తల్లి అనియమ్మన్ లను అరెస్టు చేసి నిందితులను రిమాండ్ కు తరలిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పట్టణ డిఎస్పి భక్తవత్సలం, ఈస్ట్ సీఐ శ్రీనివాసులు, ఎస్సై లు హేమాద్రి, రామస్వామి సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**- కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందరరావు**

కావలి ఆర్ సి పెన్ పవర్ జనవరి 24

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కావలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సుందరరావు పేర్కొన్నారు. శనివారం రుద్రకోట లోని స్థానిక ఆర్టీవో కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సుందర్ రావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించిన యెడల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా డస్ట్ బిన్లలో వేసేలా అందరూ సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ తమవంతుగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు కరుణాకర్, లక్ష్మి, వాహనదారులు పాల్గొన్నారు.

## రైలు నుండి జారిపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కావలి ఆర్ సి పెన్ పవర్ జనరేటర్ 24

కావలి ప్రభుత్వ రైల్వే స్టేషన్ పరిధిలోని కావలి - తెట్టు రైల్వే స్టేషన్ల మధ్య కిలోమీటర్ నెంబర్ 234/2-4 పోస్టుల మధ్య రైలు నుండి గుర్తు తెలియని మగ వ్యక్తి జారిపడి మృతి చెందినట్లు కావలి జి ఆర్ పి ఎస్ ఐ వెంకటరావు శనివారం తెలిపారు. సదరు మృతిచెందిన వ్యక్తి ఆకుపచ్చ, ఎరుపు, పసుపు రంగుల డిజైన్ కలిగిన అరచేతులు చొక్కా, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని, మృతుని ఆచూకీ తెలిసినవారు కావలి రైల్వే పోలీసులకు సమాచారం అందించాలని జి ఆర్ పి ఎస్ ఐ వెంకటరావు కోరారు.

## పాడిరైతుల సంక్షేమానికి ధూళిపాళ్ల వీరయ్య చౌదరి కృషి

పలమనేరు,పెన్ పవర్, జనవరి 24,

రాష్ట్రంలోని పాడిరైతుల సంక్షేమానికి సంగం డెయిరీ మాజీ చైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమాజీ రెవిన్యూ శాఖామంత్రి స్వర్గీయ ధూళిపాళ్ల వీరయ్య చౌదరి ఎంతోకృషి చేశారని సంగం డెయిరీ రీజనల్ మేనేజర్ డాక్టర్ వై.పి.వెంకటేశ్వర్లు కొనియాడారు.శనివారం గంగవరం మండలంలోని మేలుమాయి పాల శీతలీకరణ కేంద్రంలో ధూళిపాళ్ల వీరయ్య చౌదరి 32వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సంఘం డెయిరీ రీజినల్ మేనేజర్



మాట్లాడుతూ..పాడి రైతుల సంక్షేమానికి సంఘం డెయిరీ ఎప్పుడూ ముందుంటుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్షీరవిప్లవ పితామహుడు పాడిరైతుల ఆరాధ్య దైవం ధూళిపాళ్ల వీరయ్య చౌదరి ఆశయాలు పాటిస్తూ ముందుకు సాగుదాం అని పేర్కొన్నారు.తండ్రి అడుగుజాడల్లోనే కుమారుడు ప్రస్తుత సంఘం డెయిరీ చైర్మన్ నరేంద్రకుమార్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మేలుమాయి ఎమ్.సీ.సీ.మేనేజర్ శ్రీనాథ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 24 అజెండాలను ప్రవేశ పెట్టడం జరిగింది

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 24.

బుచ్చి. మున్సిపాలిటీ కార్యాలయంలో కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి అధ్యక్షతన సాధారణ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.... ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ సాధారణ సమావేశంలో మొత్తం 24 అజెండాలను ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ 24 అజెండాలను కౌన్సిలర్స్ అందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని,కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాలెం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తామని చైర్ పర్సన్ తెలియజేశారు.... ఈ కార్యక్రమంలో



మున్సిపల్ కమిషనర్ డి. బాలకృష్ణ, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారు....



## బాలికలు అన్ని రంగాల్లో నైపుణ్యత సాధించాలి.

**-మహిళా సంఘాలతో జాతీయ బాలికా దినోత్సవం.**

**- అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ డి ఉమాదేవి.**

తిరుపతి, పెన్ పవర్,జనవరి 24.

పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని మహిళా అధ్యయన కేంద్రం తరపున డాక్టర్. డి. ఉమాదేవి అసోసియేట్ ప్రొఫెసర్, జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని శ్రీకాళహస్తి మండలం, తొండమ నాడు గ్రామ స్వయంసహాయక సంఘ మహిళలకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.డి. ఉమాదేవి మాట్లాడుతూజాతీయ బాలికా దినోత్సవశీ ప్రాముఖ్యతను, జరుపుకోవలసి న అవసరం ఎంతైనా ఉందన్నారు.నేటి సమాజంలో బాలికలు,మహిళలు ఎదుర్కొంటున్న వివిధరకాల సాంఘిక వివక్ష, దోపిడీ, దాడులు నిత్య కృత్యమయ్యాయి,అన్నిచోట్ల వారికి రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేసారు.బాలికల సమానత్వం, విద్య, పోషణ,రక్షణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, గౌరవం, బాల్యవివాహాల నిర్మూలన గురించిఅవగాహన పెంపొందించుకోవలన్నారు. బాలికలు అన్ని రంగాలలో నైపుణ్యం పెంపొందించుకుని దైర్యంగా వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని అభివృద్ధి సాధించేందుకు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కో ఆర్డినేటర్ గర్తా రెడ్డి, సంఘమిత్ర శ్రీమతి ద్రాక్షాయిని,సంఘశీ లీడర్లు మహిళా అధ్యయన కేంద్రం రీసర్చ్ అసిస్టెంట్ డాక్టర్.ఎం ఇంద్రాణి, మరియు స్వయంసహాయక సంఘ మహిళలు పాల్గొన్నారు.

## ఇళ్లల్లో చెత్తను వీధుల్లో వేయవద్దు.

**- అపరిశుభ్ర వాతావరణమే అనారోగ్య సమస్యలకు కారణం.**







బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 24.

స్వచ్ఛఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీలో 6,7, వార్డులలో నిర్వహించినటువంటి కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . గౌరవనీయులైన కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డి పాళెం మున్సిపాలిటీలోని 6,7,వార్డులలో నిర్వహించినటువంటి స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో చైర్ పర్సన్ గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరుతూ ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి మాట్లాడుతూ ఇళ్లలోని చెత్తా చెదారాలు ఇతర వ్యర్ధ పదార్థాలను వీధుల్లో కాలువల్లో వేసి అపరిశుభ్రంగా మార్చవద్దని, కాలువల్లో చెత్త చదరాలు వేయడం ద్వారా మురుగునీటి ప్రవాహానికి అంతరాయం ఏర్పడి దోమలు పెరిగేందుకు దోహదం చేస్తుందన్నారు. తద్వారా ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి జ్వరాల పడుతున్నారని తెలిపారు. ఇళ్లలోని వ్యర్ధ పదార్థాలను డస్ట్ బిన్లలో వేసి పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని, విజ్ఞప్తి చేశారు.. అనంతరం 6,7, వార్డులలో డ్రైనేజీ కాలువలో ఆయిల్ బాల్స్ ను వేయడం జరిగిందని తెలియజేశారు... ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి బాలకృష్ణ, వైస్ చైర్మన్ ఎరుటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి, పఠాన్ నస్రీన్, కౌన్సిలర్లు కత్తి నాగరాజు , షేక్ రహమత్ భాష, రాచూరి సత్యం, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే దస్తగిరి, టిడిపి నాయకుడు పటాన్ మహబూబ్ బాషా,ఏఇ, వెంకటేష్, పూజిత, మెప్మా సీఓ నర్మద, మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, పాల్గొన్నారుడ

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

జగ్గంపేట పెన్ పవర్ జనవరి 24.

జనవరి 24:జగ్గంపేట గ్రామదేవత రావులమ్మ తల్లి జాతర మహోత్సవం కనుమ పండుగ నాడు అత్యంత వైభవంగా జరిగింది. జాతరను పురస్కరించుకుని ఈరోజు శనివారం రావులమ్మ తల్లి ఆలయం వద్ద ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ముందుగా ఆలయ కమిటీ వారు తుమ్మలపల్లి రమేష్ కి సాదర స్వాగతం పలికారు. సందర్భంగా రావులమ్మ తల్లి వారి నీ దర్శించుకుని తుమ్మలపల్లి రమేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, కిర్లంపూడి మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, కురుమల్ల నాగేశ్వరావు, జీనుమణి బాబు,పాండింగి రాంబాబు, మాదారపు వీరబాబు, గంధం శ్రీను,కొత్త కొండబాబు, కాయల మణికంత,అంకం ఓం కృష్ణ,సాయి కుమార్, గోకేడ పండు, మణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆత్మకూరుకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు..

## మెడికవర్ బిఎస్సార్ అభిరాం హాస్పిటల్ల సమన్వయంతో ప్రత్యేక కార్యక్రమం.

ఆత్మకూర్ పెన్ పవర్ జనవరి 24.
గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన సూపర్ స్పెషాలిటీ వైద్యం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మెడికవర్ హాస్పిటల్ కీలక ముందడుగు వేసింది. ఆత్మకూరులోని బిఎస్సార్ హాస్పిటల్, అభిరాం హాస్పిటల్‌ల సమన్వయంతో పలు విభాగాలకు చెందిన సూపర్ స్పెషాలిటీ డాక్టర్ల ద్వారా వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆత్మకూరులో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో నిర్వాహకులు రంజిత్ రెడ్డి మాట్లాడుతూ, ఈఎన్‌టీ, కార్డియాలజీ, యూరాలజీ, ఆర్థోపెడిక్స్ తదితర విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన డాక్టర్లు నిర్దిష్ట రోజుల్లో ఆత్మకూరులో అందుబాటులో ఉంటారని తెలిపారు. ఇప్పటివరకు సూపర్ స్పెషాలిటీ చికిత్సల కోసం నెల్లూరు, తిరుపతి వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న గ్రామీణ ప్రజలకు ఈ సేవలు పెద్ద ఊరటనిచ్చేవిగా ఉంటాయని అన్నారు.
ఈ ప్రెస్ మీట్‌లో పాల్గొన్న మెడికవర్ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ జయరామ్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో గుండె సంబంధిత వ్యాధులు వేగంగా పెరుగుతున్నాయని, సమయానికి నిపుణుల చికిత్స అందితే అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. ప్రారంభ దశలో అవుట్ పేషెంట్ సేవలు అందించి, అవసరమైతే తదుపరి చికిత్సల కోసం సరైన మార్గనిర్దేశం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రజలు తమ ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా




ఈ సూపర్ స్పెషాలిటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన వైద్యం చేరువ చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు వెల్లడించారు.



# గూడూరులో దొంగల హల్చల్‌పై పోలీసుల మీడియా సమావేశం

### ప్రజలు ధైర్యంగా ఉండాలి గస్తీ పెంచి సాంకేతికతతో దర్యాప్తు చేస్తాం:గూడూరు పోలీస్

గూడూరు, పెన్ పవర్, జనవరి, 24:
గూడూరు పట్టణంలో ఇటీవల చోటుచేసుకున్న దొంగతనాల ఘటనల నేపథ్యంలో గూడూరు పోలీసులు మీడియా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, గూడూరు ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, పట్టణంలో పోలీస్ గస్తీని మరింత పెంచుతున్నామని తెలిపారు. దొంగల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు, సీసీటీవీ కెమెరాలు, మొబైల్ ట్రాకింగ్, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేకంగా దృష్టి సారించి, త్వరలోనే నిందితులను పట్టుకుంటామని పోలీసులు భరోసా ఇచ్చారు. ప్రజలు తమ ఇళ్ల భద్రతపై అప్రమత్తంగా ఉండాలని, రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించగలమని, గూడూరులో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, స్థానిక మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జాతీయ బాలిక దినోత్సవం పై అవగాహన సదస్సు

కావలి ఆర్ సి పెన్ పవర్ జనవరి 24
జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా జలదంకి గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల యందు జూనియర్ కాలేజ్ విద్యార్థినులకు బాలల హక్కులు అవకాశాలు మొదలగు అంశములపై అవగాహన సదస్సు నిర్వహించబడినది ఈ కార్యక్రమం బయాలజీ లెక్చరర్ శ్రీ కే కొండలరావు గారి అధ్యక్షతన నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ ఎన్ హరిప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఇప్పటినుంచే మంచి ఆరోగ్య పలవాట్లు మరియు ప్రవర్తన అలవర్చుకొని ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మరియు విద్య ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకొని మగవారితో సమానంగా అన్ని రంగాల్లో ముందుండాలని బోధించడం జరిగినది లింగ వివక్షతకు



గురికాకుండా సమాజంలో ఆడపిల్లపట్ల మంచి గౌరవము మర్యాదగా చూడాలని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని , బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అవగాహన కల్పించడం జరిగినది ఈ సందర్భంగా బాలిక దినోత్సవం పై వకృత్వ పోటీలు మరియు పాటల పోటీలు నిర్వహించి బహుమతులు



అందజేయడం జరిగినది వకృత్వ పోటీల్లో జూనియర్ ఇంటర్ విద్యార్థిని నాగిశెట్టి మధులత కు , పాటల పోటీల్లో చిట్టేటి బ్లెస్సి హదాసా కు బహుమతులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త కృష్ణవేణి, సి హెచ్ ఓ ఎన్ రాణి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి రామాయణ పోటీల్లో అంబేడ్కర్ గురుకులం విద్యార్థుల ప్రతిభ

గూడూరు, పెన్ పవర్, జనవరి,24::
విశ్వహిందూ పరిషత్ విద్యా వికాస సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి రామాయణ పోటీల్లో చిల్లకూరులోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ గురుకులం పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరిచారు. ఈ పోటీల్లో ఆర్. వెంకట జస్వంత్ రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానాన్ని, వై. హేమంత్ తృతీయ స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు మరియు పతకాలను నిర్వాహకులు అందజేశారు. విద్యార్థుల ఈ ఘనవిజయం పాఠశాలకు గర్వకారణమని ప్రధానాచార్యులు ఎం. అనిల్ కుమార్ తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు మార్గనిర్దేశం చేసిన తెలుగు ఉపాధ్యాయులు బి. హరికృష్ణను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి పోటీల్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# కాపాడాల్సిన పోలీసులే....

# దౌర్జన్యానికి వడిగట్టారు.

**బాధితుడు పోతిరెడ్డి వెంకటరెడ్డి.**

తిరుపతి, పెన్ పవర్,జనవరి 24.
ప్రజలను కాపాడాల్సిన పోలీసులే కబ్జాకు పాల్పడుతూ దౌర్జన్యానికి వడిగట్టారని పోతిరెడ్డి వెంకటరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2009లో తిరుపతి టౌన్ ఆర్ఆర్ వీధికి చెందిన కుప్పారెడ్డి గారి కుమారుడు చెవిరెడ్డి చెంగారెడ్డి వద్ద నుండి తిరుపతి అర్బన్ మండలం మంగళం గ్రూపు 8లోని సర్వేనెంబర్ 109/2లో 88 అంకణాల స్థలాన్ని తన భార్య పి. అంజనాదేవిపై కొనుగోలు చేశామన్నారు. ఆ స్థలానికి రక్షణగా గోడ ఉండడంతో ఇన్నేళ్లు అలాగే ఉంచేసామన్నారు. ఈ ఏడాది జనవరి 7వ తేదీన పడిపోయిన ప్రహరీని కట్టడానికి వెళితే ఎంఆర్ పల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేసే ఎస్సై రామకృష్ణ ఈ స్థలం తనదంటూ స్థలంలోకి వస్తే బెదిరింపులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేశాడన్నారు. దీనిపై సంబంధిత అలిపిరి పోలీస్ స్టేషన్, డి.ఎస్.పికి




ఫిర్యాదు చేశానన్నారు. ఈనెల 12న జిల్లా కలెక్టర్ కు పిజిఆర్ఎస్ లో, 13న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి నారావారిపల్లెలో వినతి ఇచ్చి న్యాయం చేయాలని కోరారన్నారు. విచారణ నిమిత్తం వచ్చిన వినతి నేపథ్యంలో అలిపిరి ఎస్సై నరసింహారావు, విచారించగా ఎస్ఐ రామకృష్ణ తమ్ముడు రాయచోటిలో పనిచేస్తున్న ఎస్సై విష్ణు ది స్థలమంటూ తన స్థలం వద్దకు పోనివ్వకుండా అడ్డుపడుతూ ఈనెల 10వ తేదీన తనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి బలవంతంగా 41 నోటీసులపై సంతకాలు చేసుకున్నారన్నారు. తాను కొన్న స్థలం వద్దకు వెళితే రిమాండ్కు పంపుతానని బెదిరించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారు స్థలం వద్దకు వెళ్లడానికి ప్రయత్నాలు చేయలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దౌర్జన్యంగా కిరాయి మూకలను అడ్డుపెట్టుకొని ప్రహరీ నిర్మాణాన్ని తమ స్థానంలో చేపట్టారని, జరుగుతున్న నిర్మాణ పనులను ఫోటోలు తీయడానికి తన డ్రైవర్ను పంపితే అతని సెల్ ఫోన్ లాక్కొని పగలగొట్టారన్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లు స్పందించి తాను కొనుగోలు చేసిన భూమిపై సమగ్ర దర్యాప్తు జరిపి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.
అలిపిరి ఎస్సై నరసింహారావును ఫోన్లో సంప్రదించి వివరణ కోరగా ఎస్సై రామకృష్ణ ఫిర్యాదు తో వెంకట్ రెడ్డి పై క్రైమ్ నెంబర్ 22/2026 కేసు నమోదు చేసి నోటీసులు ఇచ్చామన్నారు. ఇరువురి వద్ద ఉన్న రికార్డులను ఎమ్మార్వో కూ ఇచ్చామని ఎమ్మార్వో ఎవరి స్థలమని తేల్చితే వారికి అప్పజెప్పుదామన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ, పరిశోధన దృక్పథాల పెంపు లక్ష్యంగా శ్రీ గాయత్రి స్కూల్




గూడూరు, పెన్ పవర్, నవంబర్,24:
విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆలోచనలను పెంపొందించాలనే లక్ష్యంతో హైదరాబాద్‌కు చెందిన అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కల్పనా చావ్లా క్రియేటివ్ మైండ్స్ ప్రాజెక్ట్ లో శ్రీ గాయత్రి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ఇంజనీరింగ్ బిహైండ్ వాటర్ సప్లై, కెన్ ఎలక్ట్రిసిటీ ట్రావెల్ వితౌట్ వైర్స్, స్పేస్ జంక్, గ్లోబల్ ఇంటర్నెట్ ఫ్రమ్ స్పేస్ వంటి ఆధునిక శాస్త్రీయ అంశాలపై విద్యార్థులు నమూనా ప్రాజెక్టులను రూపొందించి సమర్పించారు. ఈ సందర్భంగా వర్ధన్, క్రితిక, తరుణ్, నాగమనస్వి, పూజిత, కేశవ దర్శని, ఈప్సిత శ్రీ, తేజస్వి, వైష్ణవి, తన్వి, హుమేర, జగదీశ్వరి తదితర విద్యార్థులు తమ రీసెర్చ్ పేపర్లను ప్రెజెంటేషన్ రూపంలో వివరించారు. ఈ పోటీలో విజేతలకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహుమతి ప్రధానోత్సవంలో అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్ రెడ్డి, ఉపాధ్యాయులు సుప్రజ, రేవంతి, హరిత, ధనశ్రీ, నాజీరా, యామిని పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.




# వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలి

పలమనేరు,పెన్ పవర్,జనవరి 24,
పట్టణంలోని ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు మాత్రమే వినియోగించాలని మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి కోరారు. స్వర్ణఆంధ్ర-స్వచ్ఛఆంధ్రలో భాగంగా ప్రతినెలా ప్రతి 3వ శనివారము పారిశుధ్య నిర్వహణ కార్యక్రమము నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సంక్రాంతి వరుస శెలవుల నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని 4వ శనివారము నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా పురపాలక సంఘం నందు జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమమును పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయము నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇందులో మునిసిపల్ మేనేజర్ ఎస్.ఎం. ఖాదర్ మొహిద్దీన్ మాట్లాడుతూ.. పట్టణ ప్రజలందరూ బహిరంగ మలమూత్ర విసర్జనను వ్యతిరేకించాలని, అలాగే అందరూ విధిగా వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించాలని కోరారు. మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు ఇంకనూ ఎవరైననూ వ్యతిగత మరుగుదొడ్లు లేదా దెబ్బతిన్న మరుగుదొడ్ల మరమత్తులకై వినియోగించుకోవాలని కోరారు. అలాగే జిల్లా పరిషత్




బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యతిగత పరిశు భ్రతపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్పించారు. తదుపరి పురపాలక సంఘ కార్యాలయము నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ కార్యక్రమము నిర్వహించారు. జరిగినది. కార్యక్రమంలో పట్టణ ప్రజలచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఇందులో డి.ఈ. ఈ.సురేష్ బాబు,మెప్మా సిఎంఎమ్ బాబా, పురపాలక సంఘ సిబ్బంది,మెప్మా ఆర్పీలు,మరియు సచివాలయ సిబ్బంది, నాగమణి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శ్రీపురం సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు

# తిరుమల రథసప్తమి వేడుకలకు భద్రత కట్టుదిట్టం.





తిరుమల, పెన్ పవర్,జనవరి 24.

తిరుమల శ్రీవారి రథసప్తమి వేడుకల సందర్భంగా భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కు కట్టుదిట్టం చేశారు పోలీసులు. ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు ఐపీఎస్., టీటీడీ సీవీ & ఎస్ఓ శ్రీ మురళీకృష్ణ ఐపీఎస్., గార్లు సంయుక్తంగా అధికారులతో కలిసి నాలుగు మాడవీధులు, వాహన మండపం, పుష్కరిణి తదితర కీలక ప్రాంతాలను పరిశీలించి భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఆదివారం నిర్వహించనున్న రథసప్తమి వేడుకలలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన అన్ని వాహన సేవలు ఒకే రోజున జరగనున్న నేపథ్యంలో, అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పకడ్బందీ భద్రతా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రతి అధికారి మరియు సిబ్బంది తమకు కేటాయించిన విధుల పాయింట్లలో అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ విధుల పాయింట్లను విడిచిపెట్టరాదని స్పష్టంగా ఆదేశించారు. భద్రతాపరమైన ఎలాంటి లోపాలకు తావు లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.చక్రస్నానం కోసం పుష్కరిణి పరిసర ప్రాంతాల్లో భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, అదనపు సిబ్బందిని నియమించి తగు జాగ్రత్తలతో విధులు నిర్వహించాలని తెలిపారు. మహిళలు, వృద్ధులు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు.భక్తులు తప్పిపోకుండా ఉండేందుకు జియో–ట్యాగింగ్ విధానాన్ని విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా వృద్ధులు మరియు చిన్నారులకు జియో–ట్యాగ్ బ్యాండ్లు కట్టించాలని సూచించారు.

క్యూ లైన్లు, మాడవీధుల్లోని గ్యాలరీలు, దర్శన మార్గాల్లో భక్తులు ప్రశాంతంగా, క్రమబద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు చేసి, అత్యవసర సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ ఎస్డీఆర్ఎఫ్ బృందాలను కూడా బందోబస్తులో నియమించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**భక్తులకు సూచనలు:**

రథసప్తమి వేడుకలకు హాజరయ్యే భక్తులు క్యూ లైన్లలో తమ వంతు వచ్చేవరకు సహనంతో వేచి ఉండాలని, తొక్కిసలాటలకు తావు లేకుండా స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. ఇతర భక్తులకు ఇబ్బంది కలగకుండా క్రమశిక్షణతో వ్యవహరించాలని, పోలీస్ శాఖ మరియు టీటీడీ అధికారులు సూచించిన మార్గదర్శకాలు, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని కోరారు. అనవసర గుంపులు గుమిగూడకుండా, భద్రతా సిబ్బందికి సహకరించాలి

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, శాంతియుతంగా నిర్వహించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీ ఐ. రామకృష్ణ (తిరుమల), శ్రీనివాసులు, కులశేఖర్, డీఎస్పీ విజయశేఖర్ (తిరుమల), ఇతర డీఎస్పీలు, టీటీడీ వీజీవోలు రామకుమార్, సురేంద్ర, గిరిధర్, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్‌టిలో సాధారణ సమావేశం



బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ జనవరి 24.

బుచ్చిరెడ్డిపాలెం పురపాలక సంఘం కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్‌పర్సన్ అధ్యక్షతన అత్యంత కీలకమైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మరియు వివిధ వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, మంచినీటి సరఫరా మరియు వీధి దీపాల వంటి ప్రజా సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి వార్డులో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కమిషనర్ వార్డుల వారీగా కేటాయించిన నిధులు మరియు జరుగుతున్న పనుల పురోగతిని కౌన్సిల్ సభ్యులకు వివరించారు 17 వార్డులో మంచినీటి సమస్య ఇబ్బందులు పడుతున్న ప్రజలు దీని గురించి 17వ వార్డు కౌన్సిలర్ తాళ్ల వైష్ణవి మాట్లాడుతూ పంచాయితీ నీళ్లు ఉదయం 6 నుంచి 11 దాకా సాయంత్రం 4 నుంచి 10 దాకా టైం పెంచాలని మున్సిపల్ కమిషనర్ ని కోరారు కమిషనర్ రేపటి నుంచి ఉదయం 6 నుంచి 11 దాకా సాయంత్రం 4 నుంచి 10 దాకా ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి బాలకృష్ణ వైస్ చైర్మన్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పట్నంలో పలు వార్డులలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన మంత్రి సత్య ప్రసాద్

రేపల్లె పెన్ పవర్ జనవరి 24.

రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా చేస్తున్న చేస్తున్న కూటమి ప్రభుత్వంతోనే పట్టణాలు గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ అన్నారు శనివారం సాయంత్రం రేపల్లె పురపాలక సంఘం పరిధిలో 3..8..13.26 వార్డులలో నూతనంగా 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన సిసి రోడ్లను మంత్రి ప్రారంభించారు అదేవిధంగా 22వ వార్డులో గల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నీ 25 లక్షల రూపాయలతో నూతనంగా ఆధునికరించిన భవనాలను గదులను మంత్రి ప్రారంభించారు పట్టణంలోని 12వ వార్డులో మాజీ మున్సిపల్ చైర్మన్ తాడివాక శ్రీనివాసరావు పేరుతో ఆధునీకరించిన మున్సిపల్ పార్కు ను మంత్రి సత్యప్రసాద్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కట్ట మంగ సుబ్బారావు వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్త మున్సిపల్ కమిషనర్ కాకర్ల సాంబశివరావు డి ఈ మధుసూదన్ రావు ఏఈ జాన్ శామ్యూల్ ఆర్ ఐ ప్రసాద్ మేనేజర్ శివప్రసాద్ పట్టణ టిడిపి అధ్యక్షులు ఎం రామకృష్ణ టిడిపి రాష్ట్ర కార్యదర్శి జి శ్రీనివాసరావు మంత్రి సోదరుడు శివప్రసాద్ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము పట్టణ అధ్యక్షులు అబ్దుల్ సలీం టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛతను సేవగా ప్రజలందరూ పాటించాలి




గూడూరు పెన్ పవర్ జనవరి 24.

స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని గూడూర్ నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు చెప్పారు. సచివాల సిబ్బంది మరి మెప్మా సిబ్బంది తో కలసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు స్వచ్ఛతే సేవగా ప్రతి ఒక్కరూ భావించి పాటించాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నగర పంచాయతీ నందు స స ప్రోగ్రాం లో భాగంగా గూడూర్ నగర పంచాయతీ ఆఫీస్ నుండి కర్నూల్ రోడ్ లోని ట్యాంక్ వరకు మున్సిపల్ కార్మికులు మరియు సిబ్బంది మెప్మా సిబ్బంది సచివాలయ సిబ్బంది ర్యాలీగా వెళ్లి పాత బస్టాండ్ ఆవరణలో మనవహారం గా నిలబడి ప్రతిజ్ఞ చేయడం జరిగినది మరియు నగర పంచాయతీ కమిషనర్ ఈ వారం థీమ్ ఏమనగా జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర ఆంధ్ర ఈ తీమును గురించి వివరించడం జరిగినది ప్రతి ఒక్కరూ ఇంట్లో టాయిలెట్ ను ఉపయోగించుకోవాలని మరియు బహిరంగబలం మూత్ర విసర్జన నిషేధమని కూడా ఇందుమూలంగా కమిషనర్ రమేష్ బాబు తెలియజేయడమైనది ప్రతి ఒక్కరు ఇవి పాటించవలసిందిగా ఆయన సూచించడం కూడా జరిగినది

# లివింగ్ హోప్ మినిస్ట్రీస ఆధ్వర్యంలో అడవులదీవి గ్రామంలో నూతనంగా త్రాగునీటి బోర్ మంచినీటి పంపు ఏర్పాటు



రేపల్లె పెన్ పవర్ జనవరి 24.

అభివృద్ధికి నోచుకోని మారుమూల గ్రామాలలోని గ్రామీణ ప్రజలకు దాహార్తిని తీర్చడానికి లివింగ్ హోప్ మినిస్ట్రీస్ సేవ చేయడానికి మీ ముందుకు వస్తుందని డైరెక్టర్ గూడూరు మధుబాబు వారి సతీమణి సుమని అన్నారు. నిజాంపట్నం మండలశీ అడవులదీవి గ్రామంలో లివింగ్ హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్ గూడూరు మధుబాబు సతీమణి సుమని ఆధ్వర్యంలో పాస్టర్ దున్న.విజయ్ బాబు ప్రార్థన మందిరావరణంలో నూతన త్రాగునీటి బోర్ మంచినీటి పంపును నిర్మించారు. ఈ కార్యక్రమంలో భాగంగా లివింగ్ హోప్ మినిస్ట్రీస్ డైరెక్టర్స్ మధుబాబు సుమని అలాగే చర్చి పాస్టర్ దున్న. విజయ్ బాబు సంఘస్తులు, పెద్దలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. తాగునీటి పంపు ద్వారా 60 కుటుంబాలకు త్రాగునీరు అందజేయడం జరుగుతుందని వివరించారు. పల్లెలలో కూడా త్రాగునీటి బోర్ పంపులని ఉచితంగా నిర్మించడం జరుగుతుందని తెలిపారు.

# వైభవంగా శ్రీ బద్రావతి సమేత భావనా ఋషి స్వామి వారల రథోత్సవం ఊరేగింపు



రేపల్లె పెన్ పవర్ జనవరి 24.

24.01.26 రేపల్లె పట్టణంలోని ఓల్డ్ టౌన్ పద్మశాలి వారి వీధిలో గల శ్రీ భద్రావతి సమేత భావన ఋషి స్వామి వారల కళ్యాణోత్సవం అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై శనివారం రాత్రి పురవీధులలో ఊరేగించారు స్వామివారిని ప్రత్యేకంగా పులి వాహనంపై అలంకరింపజేసి అర్చకులు పూజలు నిర్వహించి స్వామివారిని అమ్మవారిని పట్టణ పూర్వీకులలో సన్నాయి బ్రాండ్ వాయిద్యాలతో కనుల పండుగ ఊరేగింపు నిర్వహించారు శుక్రవారం రాత్రి స్వామివారికి అమ్మవారికి ఆలయ కమిటీ ప్రతినిధులు దంపతుల సమేతంగా కళ్యాణం నిర్వహించారు అనంతరం శనివారం రాత్రి ఉత్సవమూర్తుల ను అలంకరించి ఊరేగింపు రంగ రంగ వైభవంగా నిర్వహించారు రేపల్లె పద్మశాలీయ బహుతమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జీవీ నాగేశ్వరరావు కార్యదర్శి ఏ శ్యాంసుందర్రావు సహాయ కార్యదర్శి టి నారాయణరావు కోశాధికారి పడవల గోపీచంద్ కార్యవర్గ సభ్యులు ఆర్.వి కాళేశ్వరరావు ఎం వెంకటేశ్వరరావు ఎం నాగేశ్వరరావు బి ఈశ్వర ప్రభాకర్ రావు బి వెంకటేశ్వరరావు కే సుబ్బారావు ఎం వెంకటేశ్వరరావు ఎం మాధవరావు పద్మశాలియ కుల బాంధవులు మహిళలు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయినారు

# పి సి పి ఎన్ డి టి చట్టం ఉప జిల్లా స్థాయి సమీక్ష సమావేశం

**- డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ :**

గుంటూరు జిల్లా ఇన్చార్జి తెనాలి పెన్ పవర్ జనవరి 24.

.... స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాలలో గల. ఉప వైద్య ఆరోగ్యశాఖాధిగారి కార్యాలయం లో నందు శనివారం గర్భస్థ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టంపై వైద్య శాఖ అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ, ఆధ్వర్యములో ఏర్పాటుచేసిన ఈ సమావేశంలో చట్టాన్ని సంబంధించిన పలు అంశాలపై చర్చించి ఈ క్రింద పలు అంశాలపై తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూగర్భస్త లింగ నిర్ధారణ నేరమని ఇది చట్ట రీత్యా శిక్ష నేరమని, లింగ వివక్షతను నిర్మూలించడానికి పి సి పి న్ డి టి చట్టాన్ని కఠినముగా అమలు చేయవలసిన అవసరం ఉందన్నారు.స్కానింగ్ సెంటర్స్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, అవసరమైన రికార్డ్స్ నిర్వహించా లని, చట్టానికి విరుద్ధముగా వ్యహరించితే కఠిన



చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.లింగ నిష్పత్తి మెరుగు పరచడం, బాలికల సం రక్షణ, సమాజములో అవగాహన కల్పించే అంశాలపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారచట్టం గురించి ప్రజలలో అవగా హనా పెంచటం, బాలికల హక్కులు కాపాడలని అన్నారు. బాలికల పరిరక్షణ దృష్ట్యా ఈ చట్టాన్ని సమర్ధ వంతముగా అమలు చేయాలనీ కోరారు.. ఈ సమావేశములో కమిటీ సభ్యులు డాక్టర్ న్. నరేంద్ర సింగ్, డాక్టర్ సురేష్, డాక్టర్ వినీల్ రెడ్ క్రాస్ కార్యదర్శి ముమ్మనేని భానుమతి , పెనుగొండ వెంకటేశ్వరరావు . శ్రీమన్నారాయణ మూర్తి పాల్గొన్నారు.

# ఏ పి టి ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించిన సిబెలగల్ ఎంఈఓ

కోడుమూరు పెన్ పవర్ జనవరి 24.

సి బెలగల్ మండలంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ క్యాలెండర్లను మరియు డైరీ ని మండల ఎంఈఓ 1 జ్యోతి మేడం ఎం ఈ ఓ 2 ఆదం భాష సార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కార్యదర్శి పి వెంకట శేషయ్య మండల అధ్యక్షులు గురుస్వామి మండల ప్రధాన కార్యదర్శి రాజేంద్ర జిల్లా కౌన్సిలర్లు సిద్ధిక్ మరియు విష్ణువర్ధన్ బూరందొడ్డి ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ అఖిల్ భాష పోలుకల్లు ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మేడం గారు మరియు ముడుమాల ప్రధానోపాధ్యాయురాలు మా బు ని మేడం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



